క్లుప్తంగా

బీఆర్‌ఎస్ నాయకుడి కుటుంబానికి పరామర్శ



జంగయ్య పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

శంకర్‌పల్లి: మండల పరిధిలోని దొంతాన్‌పల్లి గ్రామానికి చెందిన మండల బీఆర్‌ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు బాసుపల్లి రాజు , తండ్రి బాసుపల్లి జంగయ్య బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య గ్రామానికి విచ్చేసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం జంగయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశ్వినిసుధాకర్, సర్పంచ్ పాడువు శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందజేత



పౌష్టికాహారం అందజేస్తున్న నాయకులు

కేశంపేట: పాలమూరు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు. మంగళవారం మండల పరిధిలోని పోమాల్‌పల్లి, కొండారెడ్డిపల్లి, దేవునిగుడితండా, పాపిరెడ్డిగూడ గ్రామాల్లో పాలమూరు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నమో మాతృమూర్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయా గ్రామాల్లో బాలింతాలకు, గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్, పల్లె ఆనంద్‌కుమార్, అంజయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 17న సర్వసభ్య సమావేశం

ఎంపీడీఓ సంధ్య



మొయినాబాద్‌రూరల్: మొయినాబాద్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 17న నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి సంధ్య తెలిపారు. మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షురాలు నక్షత్రంజేవంతు అధ్యక్షతన జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొనాలని ఆమె కోరారు.

విద్యార్థులు గణితంలో పట్టు సాధించాలి

హెచ్‌ఎం ఝూన్సీలక్ష్మి

షాద్‌నగర్‌రూరల్: విద్యార్థులు గణితంలో పట్టు సాధించాలని హెచ్‌ఎం ఝూన్సీలక్ష్మి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెలిజర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ పైదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్‌ఎం ఝూన్సీలక్ష్మి మాట్లాడుతూ.. గణితంలో వృత్త పరిధి, వ్యాసాల మధ్య నిష్పత్తి ఎప్పుడు స్థిరంగా ఉంటుందన్నారు. పై అనేది అహేతుకమైన సంఖ్య అని, ఇది సాధారణ భిన్నం వలె వ్యక్తీకరించబడదని చెప్పారు. ఐన్‌స్టీన్ పుట్టిన రోజును జాతీయ పై దినోత్సవంగా మార్చి 14న నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాండురంగయ్య, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికుడికి న్యాయం చేయాలంటూ ధర్నా



ధర్నా చేస్తున్న కార్మిక సంఘం నేతలు

కొత్తూరు: పరిశ్రమలో పనిచేస్తూ ప్రమాదంలో చేతి వేళ్లను కోల్పోయిన కార్మికుడికి న్యాయం చేయాలని కోరుతూ మంగళవారం కార్మిక సంఘం నాయకులు పరిశ్రమ ఎదుట ధర్నా చేపట్టారు. సీఐటీయూ జిల్లా నాయకుడు సాయిబాబా తెలిపిన వివరాల మేరకు బీహార్ రాష్ట్రానికి చెందిన రాజనీష్(19) గత రెండేళ్ల నుంచి కొత్తూరు పారిశ్రామికవాడలోని జునెక్స్ ఎనర్జీ ప్రొడక్ట్స్ పరిశ్రమలో ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. కాగా, గతేడాది ఆగస్టులో విధుల్లో భాగంగా పనిచేస్తుండగా ఓ యంత్రంలో పడి రాజనీష్ చేతి వెళ్లు తెగిపోయాయి. ప్రమాదంలో గాయపడిన కార్మికుడిని యాజమాన్యం చికిత్స చేయించి నామమాత్రపు వేతనం ఇస్తూ మోసం చేస్తుంది. దీంతో కార్మికుడు నాయకులను సంప్రదించగా వారు పరిశ్రమ వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం జరిగిన చర్చల్లో యాజమాన్యం స్పందించి రూ..3 లక్షల పరిహారంతో పాటు కార్మికుడికి శాశ్వత ఉద్యోగం కల్పించడానికి ఒప్పుకుంది. ఈ కార్యక్రమంలో నాయకులు అంజుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

- చేవెళ్లలో నాలుగు కేంద్రాలు
- పరీక్షలు రాయనున్న 1200 మంది, షాద్‌నగర్‌లో 2800 మంది విద్యార్థులు
- సీసీ కెమెరాలు ఏర్పాటు, 144 సెక్షన్ అమలు



చేవెళ్ల: ఇంటర్ పరీక్షలకు సిద్ధమైన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం

చేవెళ్ల: నేటి నుంచి జరగనున్న ఇంటర్ పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద హాల్‌టికెట్ల నంబర్లు వేసే పనిలో, విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలను కల్పించే పనిలో ఆయా కళాశాలల యాజమాన్యం సిబ్బంది నిమగ్నమయ్యారు. 15వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి 12 గంటల వరకు పరీక్షలు రాయనున్నారని అధికారులు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాల నిఘా, 144 సెక్షన్ అమలు చేయనున్నారు.

మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాలు

చేవెళ్ల మండలకేంద్రంలో నాలుగు ఇంటర్ పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చేవెళ్ల ఇంటర్ పరీక్షల కస్టోడియన్ శేషాద్రి తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. చేవెళ్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ కళాశాల, వివేకానంద కళాశాల, శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్ పరీక్షా కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. మండలంలో మొత్తం ఇంటర్మీడియేట్ పరీక్షలు 1200ల మంది విద్యార్థులు రాస్తున్నట్లు తెలిపారు. వారికి కేటాయించిన టైం టేబుల్ ప్రకారం పరీక్షలు కొనసాగుతాయని చెప్పారు. పరీక్ష కేంద్రానికి విద్యార్థులు అర గంట ముందుగానే చేరుకోవాలని సూచించారు.

ఆందోళన వద్దు....విద్యార్థులకు సూచనలు

పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఆందోళన చెందవద్దని నిపుణులు సూచిస్తున్నారు. పరీక్షలు అనగానే విద్యార్థులు ఉండే ఆందోళన సహజమేనని అయితే దానిని అధిగమించేందుకు విద్యార్థులు కొన్ని సూచనలు సలహాలు పాటించి ప్రశాంతంగా పరీక్షలు రాయాలని అంటున్నారు.

▲ పరీక్ష కేంద్రాలకు అరగంట ముందుగానే చేరుకొని హాల్‌టికెట్ చెక్ చేసుకోవాలని చెప్పారు.



చేవెళ్లలో ఇంటర్‌పరీక్షా కేంద్రంలో విద్యార్థుల హాల్‌టికెట్ల నంబర్లు వేస్తున్న సిబ్బంది

▲ పరీక్షకేంద్రంలో విద్యార్థులకు కావాల్సిన తాగు నీరు, బాత్‌రూమ్‌లను అధికారులు ఏర్పాటు చేశారు. వాటిని ఉపయోగించుకోవాలి.

▲ పరీక్ష కేంద్రానికి వెళ్లే ముందు విద్యార్థులు హాల్‌టికెట్, పెన్నులు, పరీక్షా ప్యాడ్, అవసరమైతే వ్యాచ్‌ను తీసుకెళ్లాలి.

▲ విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లో ఏమి తినకుండా ఖాళీకడుపుతో పరీక్షలకు హాజరు కావద్దు. అలా వెళ్తే పరీక్ష కేంద్రంలో కళ్లు తిరిగే అవకాశం ఉంటుంది. ఖాళీ కడుపుతో ఆకలి వేస్తుంటే పరీక్షలు బాగా రాయలేరు.

షాద్‌నగర్‌లో ఏడు పరీక్షా కేంద్రాల ఏర్పాటు

షాద్‌నగర్: నేటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. షాద్‌నగర్‌లో మొత్తం 2800 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు పరీక్షల కస్టోడియన్ అధికారులు శ్రీకాంత్, కిష్టప్పలు తెలిపారు. 2210 మంది విద్యార్థులు జనరల్, 590 మంది విద్యార్థులు ఒకేషనల్ పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. షాద్‌నగర్ పట్టణంలో ఏడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. విజ్ఞాన్ జూనియర్, మొగిలిగిద్ద ప్రభుత్వ జూనియర్ కళాశాల, షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రతిభ, విశ్వభారతీ, విజేత, శ్రీసాయి ఒకేషనల్ కళాశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉదయం పరీక్షల సమయం కంటే అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు.



షాద్‌నగర్‌లోని పరీక్షా కేంద్రం

సుస్థిర పాలన మోదీతోనే సాధ్యం

బీజేపీ నాయకుడు తులసీరాం విజయ్‌కుమార్



మాట్లాడుతున్న బీజేపీ నాయకుడు తులసీరాం విజయ్‌కుమార్

శంకర్‌పల్లి: సుస్థిర పాలన అందించే సత్తా ప్రధాని మోదీకే ఉందని చేవెళ్ల నియోజకవర్గం బీజేపీ నాయకుడు వి.తులసీరాం విజయ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో బీజేపీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టిన పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. మోడీ ప్రవేశ పెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకం బేషుగ్గా ఉందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలనతో ప్రజలు విసిగిపోయారని విమర్శించారు. విద్యార్థుల నుంచి మేథావుల వరకు సామాన్యుల నుంచి కవులు, కళాకారులు, ఉద్యమకారులు అందరూ కేసీఆర్ పాలనపై అయిష్టంగా ఉన్నారని ఆరోపించారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. అలాగే, అసెంబ్లీ ఎన్నికల్లో తాను చేవెళ్ల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం బీజేపీ సీనియర్ నాయకుడు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రాములుగౌడ్, నాయకులు లక్ష్మీనివాస్, కృష్ణారెడ్డి, కుమార్‌గౌడ్, రాజేశ్వర్, లోకేష్ , మహేందర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'తో దృష్టి సమస్యలకు చెక్



వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి

కొత్తూరు: అంధత్వ నివారణలో భాగంగా ప్రభుత్వం గ్రామాల్లో నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని మక్తగూడ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాల్లో నిర్వహిస్తున్న శిబిరాల్లో ప్రజలు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. సమస్య ఉన్న వారికి మందులు, అద్దాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు వివరించారు. కంటి సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే చాలా వరకు శస్త్రచికిత్సలు అవసరం ఉండదనే విషయాన్ని ప్రజలు గ్రహించాలని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌రాజు, వైద్యులు పాల్గొన్నారు.

ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి

'కంటి వెలుగు'తో పేద ప్రజలకు లబ్ధి

చేవెళ్ల: కంటి వెలుగుతో పేద ప్రజలకు దృష్టి సమస్యలు దూరమవుతాయని గొల్లగూడ సర్పంచ్ రాంచంద్రయ్య, ఎంపీటీసీ వనం మాధవిలు అన్నారు. మండలంలోని గొల్లగూడ గ్రామంలో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేద ప్రజలకోసం ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చినట్లు చెప్పారు. మళ్లీ అధికారంలోకి బీఆర్‌ఎస్ పార్టీయే వస్తుందని దీమా వ్యక్తం చేశారు. కంటి వెలుగు కార్యక్రమంతో ప్రతి గ్రామంలో ప్రజలకు కంటి సమస్యలు లేకుండా చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ దీనిని తీసుకువచ్చినట్లు చెప్పారు. గ్రామంలోని ప్రజలంతా కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధులకు కంటి పరీక్షలు చేసి కంటి అద్దాలను అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ విఠలయ్యగౌడ్, వార్డు సభ్యులు సి. నర్సింలు, మురారిగౌడ్, పెద్ద నర్సింలు, జంగయ్య, మైహిపాల్, శ్రీను, వెంకటేశం , కార్యదర్శ మురళీకృష్ణ, డాక్టర్ సుష్మ, పీహెచ్‌ఎన్ శోభ, అప్తామిక్ ఆఫీసర్ సౌందర్య,ఆపరేటర్లు హరి, మంజుల, ఎన్ఎఎం, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ జయప్రకాష్

డాక్టర్ జయప్రకాష్

షాద్‌నగర్: నిరుపేదల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని డాక్టర్ జయప్రకాష్ అన్నారు. మంగళవారం చించోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని షాద్‌నగర్ ఇంద్రానగర్ కాలనీలో ఉన్న సబ్‌సెంటర్ సీలో ఆయుష్మాన్ భారత్ హెల్త్ మేళా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీహెచ్‌సీ డాక్టర్ జయప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీబీ వ్యాధి మైక్రో బ్యాక్టీ రియా అనే సూక్ష్మజీవి వల్ల వస్తుందన్నారు. ఈ వ్యాధి సోకిన వారికి రెండు, మూడు వారాల పాటు ఎడతెరపి లేకుండా దగ్గు, సాయంత్రం వేళల్లో జ్వరం, నెలలోపు బరువు అమాంతంగా తగ్గిపోతార ని తెలిపారు. అలాగే, ఆకలి కూడా మందగిస్తుందని, శరీరమంతా అంతా నీరసంగా ఉంటుందన్నా రు. ఇలాంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టా యని చెప్పారు. ఆరోగ్య సంరక్షణకు గ్రామ గ్రామా న వైద్య శిబిరాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సీజనల్‌గా వచ్చే వ్యా ధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలందరూ పరిశుభ్రత పాటించాలని, మంచినీటిని అధికంగా తాగాలని సూచించారు. పౌష్టిక విలువలతో కూడిన ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, హెల్త్ సూపర్ వైజర్లు రమ, చంద్రకళ, ఫార్మసిస్టు ఉదయ్‌కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, ఏఎన్ఎంలు శిరీష, కవిత, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ఎంపీడీఓ వినయ్‌కుమార్‌కు డాక్టరేట్



ఎంపీడీఓ వినయ్‌కుమార్

షాద్‌నగర్: ఫరూఖ్‌నగర్ మండల పరిషత్ అధికారిగా పని చేస్తున్న వినయ్‌కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకోనున్నారు. ఎంపీడీఓ వినయ్ కుమార్ పీహెచ్‌డీలో చరిత్ర విభాగంలో నిజాం రాష్ట్రంలో రైల్వేల అభివృద్ధి అనే అంశంపై ప్రొఫెసర్ భానుమతి రంగారావు పర్యవేక్షణలో పరిశోధన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ఇవ్వనున్నట్లు తెలిపింది.

ఆలయం పునఃనిర్మాణానికి భూమిపూజ



దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

షాబాద్: గ్రామ దేవతల దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దవేడు గ్రామంలో ఈదమ్మ దేవాలయం పున:నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ... ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు తమ ఇష్ట దైవాన్ని కొలవాని, భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు కొంత సమయం దేవునికి కేటాయించాలని చెప్పారు. ఎన్నో ఏళ్లుగా ఈదమ్మ చెరువు వద్ద దేవాలయాన్ని జీఎంఎస్‌జీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు నర్సింహులుగౌడ్, రాజేశ్వర్‌రెడ్డి, రాములుగౌడ్, కృష్ణగౌడ్, మహేందర్, సంపత్, యాదయ్య, విఠల్‌గౌడ్, నవీన్‌గౌడ్, దూసూర్‌నాయక్, రాజు, రవి, గోపాల్ తదితరులున్నారు.

అ'పూర్వ' సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

శంకర్‌పల్లి: శంకర్‌పల్లి మండలంలోని ప్రొద్దటూరు జిల్లా పాఠశాలలో 1993–94లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం మంగళవారం మండలంలోని పిల్లిగుండ్లలోని ఎస్.ఎం.హాల్‌లో ఘనంగా జరిగింది. ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకొని, పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకొని సంతోషపడ్డారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నందిగామ: ప్రమాదవశాత్తు ఇటీవల మృతి చెందిన ల్యాబ్ టెక్నీషియన్ గుండాల మల్లేష్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు తెలంగాణ డయాగ్నోస్టిక్ అసోసియేషన్ ముందుకు వచ్చింది. మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామానికి చెందిన గుండాల మల్లేష్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. విషయం తెలిసిన తెలంగాణ డయాగ్నోస్టిక్ అసోసియేషన్ షాబాద్‌శాఖ ద్వారా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వడ్ల అరవింద్‌కుమార్ మంగళవారం వెంకమ్మగూడకు చేరుకొని బాధిత కుటుంబ సభ్యులకు రూ.32 వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ.. ల్యాబ్ టెక్నీషియన్ మల్లేష్ మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని ఆదుకునే వారే లేకుండా పోయారని అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, ఉపాధ్యక్షుడు అమర్, సభ్యులు కోట సురేష్, పోతుల శ్రీకాంత్, నవీన్ చారి, ప్రసాద్, సందీప్, మధు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యతోనే ఉజ్వల భవిష్యత్

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



వార్షికోత్సవ వేడుకలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కొందుర్గు: విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఉత్తమ విద్యను అభ్యసించాలని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పేర్కొన్నారు. మంగళవారం కొందుర్గు బాలికల ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవం వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. మన ఊరు– మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలకు కావాల్సిన అన్ని వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్లమీడియం విద్యాబోధన ప్రవేశపెట్టి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను బోధిస్తున్నారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉత్తమ విద్యను పొందాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ విద్యార్థులకు గురుకుల స్టడిమెటీరియల్ పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆంజనేయులు, ఎంఈఓ కృష్ణారెడ్డి , సర్పంచ్ ఆదిలక్ష్మి, వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, ఎస్ఎంసీ చైర్మన్ వెంకటేష్, హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

కార్ల్‌మార్క్స్‌కు ఘన నివాళి

చేవెళ్ల: కమ్యూనిజం సిద్ధాంత కర్త కార్ల్‌మార్క్స్ పెట్టుబడిదారీ వ్యవస్థపై, శ్రామికవర్గం పాత్రలపై శాస్త్రీయంగా వివరించాడని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.రామస్వామి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో కార్ల్‌మార్క్స్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రామస్వామి మాట్లాడుతూ.. మానవాళికి మార్గదర్శకుడిగా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దిక్సూచిగా నిలిచాడన్నారు. అనాడే ఆయన భవిష్యత్తు ఎదుర్కోబోతున్న సంక్షోభాలను వివరించాడని చెప్పారు. అందుకే ఆయన ప్రపంచ కార్మికులారా ఏకం కండి పోరాడితే పోయేది ఏమి లేదు బానిస సంకెళ్లు తప్ప అని అనాడే చెప్పాడన్నారు. అలాంటి మహనీయులు చూపించిన మార్గాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రభులింగం, సత్యనారాయణ, సత్తిరెడ్డి, శ్రీనివాస్, అంజయ్య, శ్యామ్ ఉన్నారు.

అధికారులను సస్పెండ్ చేయాలి

బీజేవైఎం స్వచ్ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము



ఆందోళన చేస్తున్న బీజేవైఎం నాయకులు

షాబాద్: టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్, ప్రశ్నాపత్రాల లీక్‌లో ప్రమేయం ఉన్న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని బీజేవైఎం స్వచ్ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము అన్నారు. మంగళవారం నగరంలో టీఎస్‌పీఎస్‌సీ కార్యాలయం ఎదుట భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకు షాబాద్ నుంచి అధిక సంఖ్యలో నాయకులు తరలి వెళ్లినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులను నిరాశకు గురిచేశారని అన్నారు. లక్షలాది మంది నిరుద్యోగులు, విద్యార్థుల జీవితాలతో ముడిపడిన ఉద్యోగాలకు సంబంధించిన పరీక్షా పత్రాలు లీక్ చేయడం దారుణమని అన్నారు. విద్యార్థుల ప్రాణత్యాగంతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సకాలంలో ఉద్యోగాలు భర్తీ చేయడంలేదని చెప్పారు. తప్పుడు ప్రశ్నలు, నియమాలు, నిబంధనలను తప్పులు తడకగా మార్చి గ్రామీణ పేద విద్యార్థులు, అభ్యర్థులను ఆందోళనకు గురి చేస్తూ ప్రశ్న పత్రాలను రక్షించడంలో పూర్తిగా విఫలం చెందారని ఆరోపించారు. పరీక్ష పత్రాలు లీక్ అవ్వడాన్ని భారతీయ జనతా యువ మోర్చా తీవ్రంగా ఖండిస్తూ, ఘటనకు నైతిక బాధ్యత వహించిన చైర్మన్ జనార్ధన్‌రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం వహించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎతు నిరసనలు, ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి కూతురు మహేందర్ తదితరులున్నారు.

బీఆర్‌ఎస్‌పై నమ్మకంతోనే చేరికలు



పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కొత్తూరు: బీఆర్‌ఎస్ పార్టీపై నమ్మకంతోనే ఆయా పార్టీల నాయకులు, వివిధ సంఘాల వారు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతుండడం ఎంతో సంతోషకరమని స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. మంగళవారం కొత్తూరు మున్సిపాలిటీకి చెందిన పలువురు మాజీ ఎంపీటీసీ దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని నాయకులు, ప్రజా ప్రతినిధులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ పాలన దేశానికే రోల్‌మోడల్‌గా మారిందన్నారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్, శ్రీనివాస్, రాజేందర్‌గౌడ్, యాదయ్య, యాదగిరి, ఆంజనేయులు, బాల్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంతో డిమాండ్లను సాధించుకుందాం

ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అందెబాబయ్య



సమావేశంలో మాట్లాడుతున్న బాబయ్య

షాద్‌నగర్‌రూరల్: ముదిరాజులందరూ ఐకమత్యంగా ఉండి తమ హక్కులను సాధించుకుందామని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అందెబాబయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని సాయిరాజా కనెక్షన్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి ముదిరాజ్ సంఘం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అందెబాబయ్య మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు ముదిరాజ్ సంఘం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అందరు ఏకతాటిపై ఉంటే సమస్యలను సులభంగా పరిష్కరించుకోవచ్చని, హక్కులను సాధించుకోవచ్చని సూచించారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ముదిరాజ్‌లు మరింతగా రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలన్నారు. షాద్‌నగర్‌లో ఏప్రిల్ 30న పండుగ సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే సమావేశానికి ముదిరాజ్ సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సంఘం జిల్లా అధ్యక్షుడు భైరమోని మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల గోపాల్, శ్రీశైలం, రాములు, శేఖర్, శ్రీశైలం, భైరమోని సతీష్, బాల్‌రాజ్, రామకృష్ణ, నర్సింహ్మా, దేవేందర్, హరీష్, మంగ మధు తదితరులు పాల్గొన్నారు.